

శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గోర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంథ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 07

సంచిక : 2

**నేపథ్యం:**
**అవధూత శ్రీ సుబ్బరామయ్య సార్**

శ్రావణ శుద్ధ పౌర్ణమి

ఆగష్టు 2, 2023

| | |
|---|---|
| పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | శ్రీ సార్ ఈ సత్సంగంలో గురు కృప కలిగే మార్గము, కలిగితే వచ్చే మార్పు శ్రీ సార్ అనుభవంతో జోడించి తెలుపుతున్నారు. |



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

---

సత్య రూప సదాచార సత్య ధర్మ పరాయణే |
సత్యాశ్రయ స్వరూపాయ దత్తాత్రేయ నమోస్తుతే ||
అవధూత సదానంద పరబ్రహ్మ స్వరూపిణే |
విదేహ దేహ రూపాయ దత్తాత్రేయ నమోస్తుతే ||

## విషయ సూచిక


| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | 4 |
| 2 | భక్తుల అనుభవాలు | 7 |
| 3 | సార్ సత్సంగం ( డైరి విషయాలు) | 15 |
| 4 | శ్రీ సుబ్బరామయ్య సార్  లెటర్లు | 20 |
| 5 | సార్ సత్సంగం | 26 |
| 6 | మహాత్ముల వాక్యాలు | 31 |



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి






## సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

# సంపాదకీయం

ఓం సాయిరాం

## అవధూత

శ్రీ భరద్వాజ మాస్టారు "గుర్రుచరిత్ర" ముందు మాటలో పూర్ణులైన సకల మహాత్ముల రూపములో భూమిపై సంచరించే శ్రీ దత్త స్వామి అవధూతలకు మూలపురుషుడు అని ప్రస్తావించి అవధూతల లక్షణాలను ఈ క్రింది రీతి వివరిస్తారు.

"నాశరాహిత్యము, శ్రేష్ఠత్వము, విదిలించి వేయబడిన సంసార బంధము, 'తత్వమసి' అనే మహావాక్యానికి లక్ష్యమవడం వలన, అట్టివారిని 'అవధూత' యని చెబుతారు." -శ్రీ గురుచరిత్ర


"సర్వ ప్రకృతి వికారాలను విదిలించి వేయుట; దేహము మరియు యింద్రియ విషయాల యందు తగుల్కొన్న మనస్సును ఉపసంహరించి ఆత్మయందు లీనం చేసినవారు: నిష్ప్రపంచులు, ఆది మధ్యాంత భేదరహితులు ఇట్టివారే అవధూతలు." -శ్రీ గురుచరిత్ర


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టార్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

శ్రీ భరద్వాజ మాష్టారు “చివటం అమ్మ చరిత్ర” ముందు మాటలో వ్రాసిన ఈ క్రింది విషయాలు పూర్ణులైన అందరు మహాత్ములకు వర్తిస్తాయి. వారిని ఆశ్రయించే మార్గంలో మనకు దీపస్థంభాలు గా నిలుస్తాయి.

“సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు ప్రకృతిలో వివిధరూపాలు ఎంతో శోభాయమానంగా మననాకట్టుకుంటాయి. ఒక్కొక్క ప్రత్యేక లక్షణంతో మన దృష్టిలో ప్రత్యేకంగా నిలుస్తాయి. కాని యివన్నీ ఏ ఆకాశంలో వున్నాయో అది వాస్తవానికి వీటన్నింటికంటే అద్భుతమైనది, మహిమాన్వితమైనది. కాని మన దృష్టినది ఎన్నడూ ఆకర్షించదు. వాస్తవానికి అదే ముందు చెప్పినవన్నీ వుండడానికవకాశం. యోగులు, సిద్ధులు, మంత్రవేత్తలు విరివిగా మహిమలను ప్రదర్శించేవారందరూ మన దృష్టినాకర్షించే వారిలాగా వుంటారు గాని అవధూతావస్థలో నున్న జీవన్ముక్తులు ఎవరి దృష్టినీ ఆకర్షించకపోయినప్పటికీ అందరికంటే మహోన్నతమైన స్థితిలో వుంటారు.“

“జీవన్ముక్తుల సన్నిధి వారి భౌతిక దేహ పతనంతో అంతమొందదు. సశరీరులై ఉండగనే వారు ఆత్మస్థితి నంది, సర్వవ్యాపకమైన పరబ్రహ్మ

తత్వులైనప్పుడు, జనన మరణ రహితులు కూడాను. దేహముండీ విదేహులే. కారణం 'నేనీ దేహము' అన్న భ్రాంతి వారి కుండదు. అందువల్ల 'నాది, నావారు' అన్న మమతలుండవు. అలాంటి వారు శాశ్వత పదవిని పొందుతారు. జరామరణరహితులు కనుక వారికి మరణమెక్కడిది? అందుకే రమణ మహర్షి అంటారు జ్ఞానితో శిష్యులకు గల సంబంధం జ్ఞాని శరీర త్యాగంతో అంతమొందదు అని."

"అమ్మ చరితను భక్తి శ్రద్ధలతో మరల మరల పఠించి అమ్మ స్మృతిని మన హృదయంలో ప్రతిష్ఠించుకోవడమే తక్కిన సాధనంతటికీ దృఢమైన పునాది. కారణం మనిషి దేనిని దీర్ఘకాలం భావిస్తాడో ఆ విషయం యొక్క గుణాలు అతని మనస్సు మీద ముద్రించుకుంటాయి. అమ్మలోని వైరాగ్యం, గురుభక్తి, సాధనలో దృఢనిష్ఠ, వారిలోని స్థిత ప్రజ్ఞ లక్షణాలను మనం భావన చేసిన కొద్దీ, మన మనస్సుకు కూడ అట్టి సంస్కారాలు బలీయ మవుతాయి. అందుకు విరుద్ధమైన సంస్కారాలు నశిస్తాయి. అమ్మ మనకు ప్రసాదించాలని తాపత్రయపడిన వికాసం కలుగుతుంది. "దృఢంగా నీ గురువును విశ్వసించి అంటిపెట్టుకో, గురువే సకల దేవతలు. వేరు

సాధనలు, శాస్త్రాలు అవసరంలేదని శ్రీ సాయి యిందుకే అన్నారు. అందరి హృదయాల యందు అమ్మ శక్తి వర్ధిల్లు గాక!"

## భక్తుల అనుభవాలు

## అవధూత శ్రీ సుబ్బరామయ్య సార్

ఒక పర్యాయం సద్గురు శ్రీశ్రీశ్రీ దర్గాస్వామి వారు శ్రీ సుబ్బరామయ్య సార్ గురించి ప్రస్తావిస్తూ "వాడేమి అవధూతరా?" అని అన్నారు. సుబ్బరామయ్య సార్ గారి దగ్గరకు వచ్చిన భక్తుల అనుభవాలలో సార్ లో అవధూత లక్షణాలు ఏవిధంగా ప్రకటమయ్యాయో ఒకసారి తరచి చూచుకుంటూ వాటిని ఇక్కడ పొందుపరుస్తున్నాము.

- సాయి ఒకసారి గొలగమూడి లో సార్ వద్ద కొద్ది నెలలు ఉన్నప్పుడు సార్ వద్దకు వెళ్ళాడు. సార్ అప్పుడు నిక్కరు, బనియన్ మాత్రం వేసుకొని మధ్య రూములో పడక కుర్చీలో కూర్చొని ఉన్నారు. సార్ ను చూడగానే సాయికి 'అవధూతలా ఉన్నారు సార్' అని అనిపించింది. సార్ ప్రక్కకు వెళ్లి సాయి క్రింద కూర్చొన్నాడు. అప్పుడు సార్ కు వచ్చిన లెటర్స్ చదువుతూ ఉన్నారు. సార్ సాయికి ఆ లెటర్స్ లో కొన్ని ఇచ్చి పైకి చదవమన్నారు. అందులో మొదటి లెటర్ లో **'అవధూత శ్రీ**

**సుబ్బరామయ్య సార్ కు** నమస్కరించి వ్రాయునది' అని, రెండవ లెటర్ లో కూడా **'సద్గురు శ్రీ సుబ్బరామయ్య సార్** దయచుపి మా భారం వహించాలి' అని, మరో లెటర్ లో '**తండ్రి శ్రీ సుబ్బరామయ్య సార్**' అంటూ వాళ్ల కష్టాలు నివేదించుకోవటం జరిగింది. శ్రీ సార్ సాయికి అంతరంగంలో పెట్టిన ప్రేరణ, అప్పుడు బాహ్యంగా ఇతరుల సంభోధనలు మొదటిసారి విన్న సాయికి, శ్రీ సార్ అవధూత అనే ప్రేరణ వారు ఇచ్చినదే అని, శ్రీ సార్ బహిరంతర్ వ్యాపి అనీ ఎరుక పరిచారనిపించింది.

- సార్ కి ఆరోగ్యం బాగున్నంతవరకు ఎవరైనా వచ్చి సార్ కి పాద నమస్కారం చేస్తే సార్ వారిని తీవ్రంగా వారించేవారు. ఒక్కొక్కసారి వారికి ప్రతి నమస్కారం పెట్టేవారు. సార్ కి అనారోగ్యం వచ్చిన తర్వాత సార్ కి ఎవరు వచ్చి పాద నమస్కారం చేసినా వారించేవారు కాదు. సార్ అనుభవంలో వాళ్లు వేరు, ఆయన వేరు అనే భావన దాటినట్లు శరీరం యొక్క అవధులు దాటి విశ్వచైతన్యంతో తాదాత్మ్యం లో ఉన్నట్లు కొంతమంది భక్తులకు తోచేది.
- “యస్య బ్రహ్మణి రమతే చిత్తమ్“ అని శంకరాచార్యుల వారు చెప్పినట్లు సార్ ఎప్పుడూ కూడా విశ్వ చైతన్యంతో అనుసంధానమైనట్లు ఉండి తన

చుట్టుపక్కల ఎవరేమి మాట్లాడుకున్నా, టీవీ చూస్తున్నా ఏమి పట్టించుకునే వారు కాదు. క్రింద పేర్కొన్న అనుభవాలు ఈ విషయాన్ని తెలుపుతాయి.

- దేశ కాల పరిస్థితులను దాటినట్లు ఉండేవారు. కొన్ని సమయాలలో పరిచయస్తులను కూడా గుర్తుపట్టనట్లు ఉండేవారు. గుర్తుపట్టలేదా అంటే ఆయన తన కోసం వచ్చిన భక్తులకు ఏమి కావాలో అవి జాప్యం లేకుండా, పూర్ణ ప్రజ్ఞతో గైడ్ చేస్తూ ఉండేవాడు. గైడ్ చేయాల్సిన అవసరం లేకపోతే మాట్లాడే వారే కాదు. ఒక ఉదాహరణ ఏమిటయ్యా అంటే చెన్నై జగదీష్ గారు వాళ్ళు గొలగమూడిలో స్థలం తీసుకోవాలా లేదా అనే విషయమై ఎన్నో తర్జనభర్జనలు పడి ఎన్నోసార్లు సార్ దగ్గరికి వచ్చి సార్ తో ప్రస్తావించేవారు. ఆయన సార్ ని అడిగేవారు, ఏమని? 'సార్! గొలగమూడిలో స్థలం కొనుక్కోమంటారా?' అని అడిగితే, సార్ ఏమి మాట్లాడేవారు కాదు. తర్వాత వెంబడే జగదీష్ గారు సరే సార్ అట్లాగైతే కొనము అని చెబితే, వెంబడి సార్ మాట్లాడుతూ "నేను ఆ మాట చెప్పలేదే!" అనేవారు. జగదీష్ గారు వెంబడే అలాగైతే కొనమంటారా? అంటే మరలా మౌనం! అంటే ఎవరికి ఏ గైడెన్స్ ఇవ్వాలో అది ఇచ్చేవారు. అంతకంటే ఎక్కువ మాట్లాడే వారు కాదు.

- ఒక్కొక్కసారి దక్షిణామూర్తి లాగా ఉండేవారు. సద్గురువు సచ్ఛిష్యుడిని తనంతటివాడిగా చేస్తారు అని చెప్పిన దానికి నిదర్శనంగా, సుబ్బరామయ్య సార్ వారి గురువైన అవధూత శ్రీ వెంకయ్య స్వామి ఒకటే అనే భావన, అనుభవాలు ఎంతోమంది భక్తులకు ఉండేవి. ఉదాహరణకు దమ్మపేట దారా నాగేశ్వర రావు గారు గొలగమూడిలో ఒక ఆదివారం ఉదయం 4 గంటలకు వెంకయ్య స్వామి మందిరానికి ప్రదక్షిణాలు వెళ్లాల్సి ఉంది కూడా స్వామి దగ్గర ప్రదక్షిణాలు చేసుకునే అవకాశం ఉండదు అని స్వప్నంలో చెబుతూ ఉంటే అదే స్వప్నంలో సుబ్బరామయ్య గారు కనపడి అక్కడ చేయలేకపోతే ఇక్కడ (సార్ సమాధి వద్ద) చెయ్యవచ్చు కదా అని చెప్పారు. అంటే స్వామి సమాధి మందిరానికి ప్రదక్షిణాలు చేసినా సార్ సమాధి దగ్గర ప్రదక్షిణాలు చేసినా ఒకటే అని చెపుతున్నారు.
- సార్ గాఢ నిద్రలో ఉండేవారు. మధ్యాహ్నం పూట సుమారు మూడు గంటలకి సార్ ధర్మపత్ని ఆహారం తీసుకొచ్చి సార్ ని లేపి పెట్టేవారు. సార్ నిద్రలేస్తూనే నోట్లో పెట్టిన ఆహారం తినటం స్టార్ట్ చేసేవారు. సామాన్యంగా మనం అయితే నిద్ర లేవంగానే ఒళ్ళు విరుచుకొని,

మంచినీళ్లు తాగి అంటే ముఖ్యంగా నాలుకని తడుపుకొని, తింటాము. కానీ సారు డైరెక్ట్ గా తినటం చాలా చిత్రంగా అనిపించేది.

- శ్రీ సార్ చాలా సమయం పడుకుని ఉండే రోజులవి. అప్పుడు నీరసంగా ఉంటూ అరుదుగా కూర్చొనేట్లు ఉండేవారు. కానీ భౌతికస్థితికి భిన్నంగా భక్తులను అనుగ్రహించదలచినప్పుడు చిత్రంగా అనుగ్రహించిన సన్నివేశాలు ఉండేవి. ఒకసారి సాయిశివ బెంగళూరు నుండి  శ్రీ సార్ దర్శనార్థం వచ్చాడు. చాల రోజులుగా ఎక్కువ సమయము కూర్చొని శ్రీ సార్ ఆ రోజు శివ, నగేష్, సాయి, ప్రసాదు మొదలగు వారితో మాట్లాడుతూ ఎంతో సమయము గోడకైనా ఆనుకోకుండా కూర్చొని మాట్లాడారు. వారి సందేహాలకు, విన్నవింపులకు  సమాధానాలిస్తూ శ్రీ సార్ సన్నిధి, సందేశము అనుగ్రహించారు.
- సుబ్బరామయ్య సార్ గారు సత్సంగం చేసేటప్పుడు స్వామిని "ఎప్పుడూ కూడా అనారోగ్యం లేకుండా మంచాన కుంచాన పడకుండా, ఎవరితోనూ సేవ చేయించుకోకుండా తీసుకెళ్లి పోతే అదే చాలు" అని కోరుకున్నట్లు చెప్పేవారు. అంతే కాదు, సార్ అలా శ్రీ స్వామికి సేవ చేసి శరీరం వదిలేసిన వారి భక్తుల గురించి ఎంతో గొప్పగా చెప్పేవారు

కూడా.  కానీ సార్ కి పక్షవాతం వచ్చిన తర్వాత ఏనాడు బాధపడినట్లు కనపడలేదు. ఏనాడు స్వామి ఇలా చేశాడే! అని చెప్పి వాపోయిన సందర్భం ఏమీ లేదు. సార్ కి పక్షవాతం రాకముందు ఒకరోజు ఒక సందర్భంలో మాట్లాడుతూ "**నేనిక చేయాల్సిన పనులేమీ లేవు, ఇంకే కోరికలు లేవు**" అని అన్నారు.

- ఆ పక్షవాతం వచ్చినప్పుడు భక్తులు సార్ ని చూడటానికి వచ్చారు అప్పుడు వచ్చిన సాయితో "తగ్గాలనుకుంటే తగ్గదా!" అని అన్నారు. దాని తర్వాత నెల రోజుల కల్లా సార్ కి పక్షవాతపు ఛాయలన్నీ కూడా పోయినాయి.
- ఆ రోజుల్లోనే మరో సారి సాయి సార్ ను దర్శించుకొని త్రివేండ్రం మరురోజుకు  వెళ్ళవలసి వుంది. అనుకోకుండా మరురోజు, ఆ పై రోజు సెలవు అని అప్పుడు తెలిసి మరో రోజు ఆగుదమా, లేక ఈ రోజు రిజర్వేషన్ ప్రకారం బయలు దేరటమా ? అని శ్రీ సార్ ను అడిగితే సార్ కాయిన్ టాస్ వేసి నిర్ణయించుకో అన్నారు. సాయి 'మీరే చెప్పండి సార్' అంటే, "బయలుదేరు" అన్నారు. సాయి బయలుదేరి, గొలగమూడిలో ఆటో ఎక్కక ముందు సార్ కాయిన్ టాస్ చేయమన్నారు కదా అనిపించి వేస్తే toss ద్వారా కూడా

బయలుదేరమనే వచ్చింది. ఆ రకంగా శ్రీ సార్ ఏ రీతిగా నైనా పలుకగలరు అన్న విశ్వాసాన్ని శ్రీ సార్ ప్రసాదించారు.

- సామాన్యంగా మనకి ఆరోగ్యంగా లేనప్పుడు సేవ చేసేవారిని చూస్తే మనకి వాళ్ళ మీద కొంచెం అభిమానం, గౌరవంతో ఉంటాము. మనం కొంచెము వారి గురించి ఆలోచిస్తాము అంతేగాక మనకి త్వరగా ఆరోగ్యం చేకూరాలని కోరుకుంటాము. కానీ సార్ విషయంలో చాలా చిత్రంగా ఉండేది.
  - సార్ ఏనాడు నిస్పృహలో ఉండలేదు. ఎవరిపై ఆధారపడిన భావం కానరాదు.
  - అమ్మగారు సార్ కి ఎన్నో రకాలుగా సేవలు చేస్తూ ఉండేవారు. ఒకసారి ప్రసాదు సార్ తో 'అమ్మగారు ఇంత పని చేస్తున్నారు కదా మీకు ఆరోగ్యం బాగు కావాలని ఉండదా సార్?' అని అడిగాడు. అప్పుడు సార్ "నాకు అలాంటి ఆలోచనలు రావు" అని చెప్పారు.
  - ఒకసారి ప్రసాదును సార్ తమ వీపు గీకమన్నారు. ప్రసాదు (దువ్వెనతో) గీకటం స్టార్ట్ చేసిన తర్వాత సార్ తో 'సార్! మా అందరికీ కూడా ఏ ఆహారం తినాలి, ఏ ఆహారం తింటే ఆరోగ్యం బాగుంటుంది అనేది చెప్పేవారు కదా! మీరు కూడా ఇప్పుడు మీ

ఆరోగ్యం బాగవటానికి ఎలాంటి ఆహారం తింటే బాగుంటుందో చెప్తే ఆ ఆహారం తీసుకోవచ్చు కదా' అని అడిగాడు. అప్పుడు సార్ **"ఇచ్చిన పని సరిగ్గా చెయ్యి"** అన్నారు.

- ఒకసారి సార్ ప్రసాద్ తో తమను కూర్చోబెట్టమని చెప్పారు. ప్రసాదు కూర్చోబెట్టడానికి ప్రయత్నం చేస్తూ ఉంటే సార్ శరీరం అంతగా సహకరించట్లేదు. అందువల్ల ప్రసాదు సార్ కు ఇబ్బంది ఎందుకు అని పైకి లేపకుండా కొంచెంసేపు ఉన్న తర్వాత పైకి లేపాడు. సార్ తో ప్రసాద్ మాట్లాడుతూ 'సార్ మీరు చాలా బలంగా ఉన్నారు. సార్ మిమ్మల్ని లేపడం కష్టం సార్' అని అన్నాడు. సార్ ప్రసాద్ తో ఇక్కడికి ఎందుకు వచ్చినట్టు ...? అని తిట్టటంతో ప్రసాద్ అర్థమైంది ఏంటంటే సార్ అనారోగ్యంగా ఉన్నది భక్తులు సేవ చేసుకునే అవకాశం ఇవ్వటానికే అని.
- సార్ కి దంతధావనం చేయించేటప్పుడు నలుగురు ఐదుగురు సేవకులు ఉండేవారు. ఒకళ్ళు నీళ్లు పట్టుకుంటే, ఇంకొకళ్ళు సార్ ఉమ్మివేయటానికి మగ్ పట్టుకుంటే, ఇంకొకరు టంగ్ క్లీనర్ పట్టుకుని, ఒకళ్ళు సార్ మూతి తుడవటానికి టవల్ పట్టుకుంటే, ఇంకొకళ్ళు సార్ వెనకాల వీపుకి ఆన్చుకొని కూర్చోబెట్టేవారు.

వీళ్లంతా అంత coordination గా ఉండకపోయినా సార్ ఏనాడూ ఇంతమంది అనవసరం అనిగానీ, విసుగ్గానూ ఉండేవారు కాదు. అలానే సార్ కి స్నానం చేయించేటప్పుడు కూడా 4-5 భక్తులు చేయించేవారు. సార్ ఏనాడూ అసౌకర్యంగా ఉందని చెప్పలేదు మరియు అలాంటి ఎక్స్ప్రెషన్స్ పెట్టలేదు. కొంతమంది భక్తులకు సార్ కి ఆయన శరీర అవధులు దాటి భగవంతుడికి చెప్పే "సహస్రాక్ష సహస్రపాత్... " అన్నట్లు అంతటా తమనే చూస్తున్నట్లు ఉన్నారా అని అనిపించేది.

- సార్ కి అనారోగ్యంగా ఉన్నప్పుడు కాళ్ళకి వ్యాయామం కింద ఒక పెడల్స్ ఉన్న కదలని సైకిల్ ను తొక్కించేవారు. అప్పుడు సార్ చుట్టూ కనీసం ముగ్గురు నలుగురు భక్తులు ఉండేవారు. సార్ ఎన్నిసార్లు తొక్కుతున్నారో లెక్కపెట్టమనేవారు. సాయి ఒకసారి లెక్కపెడుతూ ఎదో ఆలోచనలో పడి మరచి పోతే కొంత సమయం అయిన తర్వాత, సాయి ఏమి అడగకనే, "పెడల్ తొక్కటం ఎన్నిసార్లు అయినది చెప్పి ఇంక లేక్క పెట్టు !" అని చెప్పారు. ఇలా శ్రీ సార్ సర్వజ్ఞత్వం ప్రకటము అయి, మన శ్రద్ధను జాగృతం చేసే వారు. అందువల్ల ఆయన చుట్టూ ఎన్ని జరుగుతున్నా తమ

సహజస్థితిలో ఉండేవారు, ఎక్కడ ఏమి జరుగుతున్నదో తెలుస్తూ ఉండేది.

## సార్ సత్సంగం (ప్రసాద్ డైరీ)

18Sep2004

- సార్ ఏడు సంవత్సరాలు ఎన్నో కష్టాలు పడ్డారు. అలా కర్మను తీసేశారు స్వామి. స్కూల్ కి ముందరగా వెళ్దాం అనుకొని త్వరగా స్టార్ట్ అయినా సైకిల్ ప్రాబ్లం, లేదా మధ్యలో ఎవరు ఎవరో ఆపి ఒక మాట చెప్పాలంటూ మాట్లాడటం etc. సార్ లేటుగా స్కూల్ కి వెళ్తే స్కూల్ హెడ్మాస్టర్ ఐదు రూపాయలతో స్టాఫ్ కి టీ తెప్పించి సార్ ని ఉద్దేశిస్తూ సాయి భక్తులు ఇలా వస్తారోయ్ అని అవమానించేవారు. ఇన్ని కష్టాలు పడిన ఇప్పుడు ఎంత హాయిగా ఉందో!
- అరవిందఘోష్ ని జైల్లో పెట్టినా ఏమాత్రం బాధపడలేదు. ఎన్ని కష్టాలో : అన్నంలో రాళ్లు, కూరలో గడ్డి, కూర పల్చగా ఉండటం, రూమ్ ఇరుకుగా ఉండటం, సఫకేటింగ్ గా (ఊపిరి ఆడకుండా) ఉండటం లో, టిన్ లో నీళ్లు ఎండకి వేడెక్కటం, వర్షం వస్తే జైల్లోని

నేలంతా తడవటం అప్పుడు నుంచొని రావాల్సి రావటం ఇలా ఎన్ని కష్టాలు అనుభవించారు. ఇన్ని కష్టాలు లేకపోతే అలా శ్రీ కృష్ణ దర్శనం అయ్యేది కాదు!

- స్వామి నీ ఇష్టం! ఎన్ని ఇబ్బందులు అయినా పెట్టుకో!! ఆయనకు తెలుసు ఏది మంచిదో! స్వామిని ఏది అడగకూడదు. ఆయన సర్వము చూసుకుంటాడు. ధైర్యంగా ఉండాలి. ఆయనకు తెలుసు ఏది మంచిదో!
- సత్య హరిశ్చంద్రుడు ఆయన బిడ్డ చనిపోయినప్పుడు భార్యను గుర్తు పట్టి స్మశానంలో ఏడిచారు. జ్ఞాని అయిన వాడు అలా ఏడవడు. గూడూరులో భరద్వాజ మాస్టర్ గారి బిడ్డ చనియాడు. అమ్మగారు ఒక్క బొట్టు కూడా కళ్ళ నీళ్లు పెట్టుకోకపోవడం చూసి భరద్వాజ్ మాస్టర్ నా కృషి సఫలమైంది అన్నారు.
- గుడ్ ఇంప్రెషన్ ని పోగొట్టుకోకూడదు.
- ఇచ్చిన డ్యూటీ బాగా నిర్వర్తించాలి.
- సత్యం ధర్మం తప్పకుండా ఉండాలి. ధర్మం అంటే ఇచ్చిన పని సక్రమంగా చేయాలి. హరిబాబు ఆఫీస్ కి వెళ్లకుండా ఎవరికో చెప్తే

భరద్వాజ మాస్టర్ ఖండించి అలా చేయకూడదు. గుడ్ ఇంప్రెషన్ని పోగొట్టుకోకూడదు అని చెప్పారు.


- మానసికంగానైనా తప్పు చేయని వాడంటూ ఉండడు. స్వామి మారుస్తాడు. ఆయన మీద విశ్వాసం బాగా ఉండాలి. చలమానాయుడు వక్కెమ్మ నది ప్రవాహం దాటడం - చలమానాయుడుకి మెడ వరకు తడవడం, వక్కెమ్మకు మోకాళ్ళ వరకు తడవడం - వారిద్దరి విశ్వాసాలలోని తేడా!
- ఉదాసీనో గత వ్యధ: బలహీనతల్ని అతిగా పట్టించుకోకూడదు, ఆలోచించకూడదు!

27 Nov 2004

- ఆవాలు వేయించినవి, తెల్ల గడ్డలు తింటే వాతం చేయదు
- మంతెన సత్యనారాయణ రాజు గారి దశ పుస్తక మాల చదివిన తర్వాత చెప్పినవి.
    - రోజుకు ఫైవ్ లీటర్స్ వాటర్ త్రాగాలి. ప్రొద్దున్నే ఒకటి ఒకటిన్నర లీటరు వాటర్ తాగి అటు ఇటు తిరుగుతూ పొత్తికడుపు మీద మనసు ఉంచాలి.








- ○ మొలకెత్తిన గింజలు పచ్చిశనగలు, శేనగలు, పెసలు, గోధుమలు ప్రొద్దున్నే నానబెట్టి సాయంత్రం ఒక తడిగుడ్డలో ఉంచాలి. ఉదయానికి గింజలు మొలకెత్తుతాయి అంగుళం పొడుగు తేమకి. వాటిని కొన్నింటిని నోట్లో వేసి బాగా నమలాలి
- ○ ఆకుకూరలు కట్ చేసి గ్రైండర్లో జ్యూస్ లాగా చేసి పిప్పిని తీసేసి త్రాగితే మంచిది. రుచి కోసం తేనె గాని నిమ్మకాయ పిండుకుని గాని త్రాగవచ్చు.
- ○ ఉప్పు నూనె వల్లనే పొట్ట వచ్చేది. ఉప్పు ఎక్కువగా తినటం వల్ల దాన్ని బయటకు పంపించడానికి శరీరం కృషి చేయాల్సి ఉంటుంది. ప్రేగులలో ఉప్పు గోడలు ఏర్పడి స్టూల్స్ (విరేచనం) ఫ్రీగా అవ్వదు. ఈ ప్రాసెస్ కి మూత్రపిండాలలో maximum ఎనర్జీ కన్జ్యూమ్ అవుతుంది
- ○ ఉప్పు, కారం, పులుసు నూనెలు లేకుండా తింటేనే అసలైన ఆరోగ్యం. సార్ దీనిమీద స్ట్రస్ట్ చేశారు

- సాధకులు చిరుతిండి తినరాదు. తినాలనిపిస్తే అవి ఎక్కువగా కొని అందరికీ పంచి సాయిబాబా ఆ రూపంలో తింటున్నాడని భావన

చేస్తూ ఉంటే ఆ చాపల్యాలు పోతాయి. మాస్టారు రసగుల్లలు కొనిపెట్టి పంచమని కొంచెం నోట్లో వేసుకున్నారు.


- నాకు చివరి గురువారం రాత్రి సార్ ని తలచుకోగానే కడుపు నొప్పి తగ్గింది అని చెప్పాను. అప్పుడు సార్ “నువ్వు వెంకయ్యస్వామికి చెప్పుకోగానే స్వామికి అది అందినది” అని చెప్పారు.
- కడుపు చాలా డెలికేట్ గాను, cruel గాను పనిచేస్తుంది. అందువల్ల దానికి పడే పదార్థాలు మాత్రమే పెట్టాలి. ఆకలితో ఉన్నప్పుడు ఫ్రూట్స్ తిన్నా పర్వాలేదు. లేకపోతే అది చాలా తప్పు.
- సార్ శీతాకాలం మజ్జిగ త్రాగరు. కూర ముక్కల్లో నీరు ఎక్కువ పోసి వండిన తర్వాత ఆ రసాన్ని అన్నంలో కలుపుకొని కూర దబ్బలు నంచుకొని తింటారు.
- సార్ రాత్రి డైట్ : లోటాన్నర నీరు, మూడు చెంచాల రవ్వతో చేసిన జావ .


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

# శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు

## శివ శ్రీ దర్గాస్వామి వారితో సంభాషణ, శ్రీ సుబ్బరామయ్య సార్ కు లెటర్:

క్షేమము ఓం శ్రీ సాయిరాం హైదరాబాదు

22-06-2002

పూజ్యనీయులైన శ్రీ సుబ్బరామయ్య గారికి మీ శివ నమస్కరించి వ్రాయునది.

ఈ రోజు రాత్రి సద్గురు శ్రీ దర్గా స్వామి వారికి Phone చేశాను. "అంతకు ముందు రోజు వచ్చిన కల గురించి (కలకత్తా, హనుమాన్ ఘాట్ లో రెండు రోజులు తపస్సు చేయమన్న దాని విషయమై) అడిగాను.

స్వామి చెప్పారు. **"మొదట వాక్ తపస్సు చేయాలి. మాటలు మాట్లాడే ముందు బాగా ఆలోచించి 'తూచి' మాట్లాడాలి. ఎదుటివాడు మనను కొట్టినా, పరుషమైన మాట రాకూడదు. మంచి మాటే నోటి నుండి రావాలి"**. అప్పుడు నేను 'మాటలు చాలా తక్కువగా మాట్లాడాలా?' స్వామి అంటే **"అందరితో మాట్లాడాలి, కానీ మంచి మాటలు, అవసరమైనంతే మాట్లాడాలి"** అన్నారు. తరువాత **"మనస్సే గుహ, మనస్సులో అక్కర్లేని కోరికలు రానీయకూడదు. మనస్సును నిగ్రహించాలి."** అన్నారు. ఎలా నిగ్రహించాలి స్వామి? అన్నాను. అప్పుడు స్వామి **"అమ్మ కూడా (అమ్మయ్య గారు) దర్శనమిచ్చిందన్నావు కదా! అంటే సద్గురు పీఠం దర్శనమిచ్చింది.**

**నీకు నచ్చిన నామం బాగా స్మరించు. 'సద్గురు దేవా' అనుకో, 'సద్గురు స్వామి' అనుకో, 'సద్గురు దర్గాస్వామి' అనుకో. తినగ తినగ వేము తియ్యనుండు అన్నట్లు చెప్పగా, చెప్పగా నామం అలా అవుతుంది. మనసు నిగ్రహింప బడుతుంది.**”

అమ్మ చెప్పమన్నది (కలకత్తా). అందుకనే చెప్పాను. ఆ తపస్సుకు  అర్హుడు కావడానికి ముందు ఇది చేయాలి. అప్పుడు దానికి అర్హుడు అవుతావు.

హనుమాన్ అంటే ఆంజనేయస్వామి అంటే చిరంజీవి.  ఈ దేహంలో నుండి చుక్కలు పోనీయకూడదు. ఇంద్రియాలను నిగ్రహించుకోవాలి. అమ్మ అదే చెప్పింది. గుహలో హనుమాన్ ఘాట్ లో తపస్సు చేయడమంటే అదే! వంటి నుండి చుక్కలు పోనియకూడదు.”

అప్పుడు స్వామీ ఇంతకు ముందు ఒకసారి కలలో “అవీ, ఇవీ, తినవద్దు. గంట ప్రదక్షిణాలు చేయి. సత్సంగానికి  టైం కు హాజరు కావాలి” అని చెప్పారు, అన్నాను. అప్పుడు స్వామి “గురుగీత చదువు” అన్నారు. "గురు గీతా" స్వామి? అని నేను అనగా స్వామి, కాదు  “గురు చరిత్ర", నీ దగ్గర వుంది కదా! “సాయి లీలామృతం” కూడా పారాయణ చేయి. మార్గం చిక్కుతుంది. అన్నారు. సత్సంగానికి వెళుతున్నావా? అనో, వెళ్ళు అనో అన్నారు. అప్పుడు నేను స్వామీ ఇక్కడ ఎవ్వరూ సత్సంగం చేయట్లేదు

అన్నాను. “నీ మనస్సులోనే సత్సంగం చేసుకో” మని అన్నారు. “ఇప్పుడు ఏం చేస్తున్నావు?” అన్నారు. B. Tech 3rd year అయింది స్వామి, 4th year లో join అవ్వాలి అన్నాను. స్వామి “Final year కి వచ్చావన్న మాట. GATE వ్రాయిస్తాము. M.E. చేయాలి - ME చేయాలి” అన్నారు. ఇప్పుడు ఇక్కడ Coaching కి వెళ్ళుతున్నాను స్వామి అంటే, “Prepare అయి ఉండు. అప్పుడు వ్రాయిస్తాము. స్కాలర్షిప్ ఇప్పిస్తాము. బాగా చదువు. నామస్మరణ చేసుకుంటూ ఉండు. ఏవయినా అనుమానాలు ఉంటే మరల Phone చేయి. సలహాలు ఇస్తాము. జయం కలుగుతుంది. శుభం కలుగుతుంది.” అని ఫోన్ పెట్టేసారు.

**శ్రీ సార్ కు వ్రాసిన ఈ లెటర్ కు రిప్లై :**

ఓం

Golagamudi,

27-06-2002

Dear Siva,



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

నీ లెటర్ చేరింది. శ్రీ దర్గా స్వామి వారు హనుమాన్ ఘాట్ అంటే చాలా గొప్ప వివరణ ఇచ్చారు. వారు చెప్పింది తప్పక ఆచరించు. మన తెలివి తేటలు ఉపయోగించకుండా – మీరు చెప్పినదాన్ని హృదయపూర్వకంగా దాని నిజమైన అంతరంగిక అర్ధం ప్రకారం ఆచరించేటట్లు నన్ను ప్రేరేపించు ప్రభూ" అని చెప్పుకో. "సద్గురు దేవా" అనేది విశ్వ గురుడైన సద్గురుని నామం. దాన్ని ఏమారకుండా తిరికవేళల్లోను, తోవన నడిచేటప్పుడు, స్నానం చేసేటప్పుడు, అన్నం తినేటప్పుడు, మలమూత్ర విసర్జన సమయం లోను, చాలా తీవ్రంగా చేస్తూ ఉండు – అమ్మ క్షేమంగా ఇల్లు చేరింది అనుకుంటాను. అమ్మ బెంగుళురు పోకుండా దమ్మపేటకే వచ్చేసింది. చీట్లు వేస్తే బెంగుళూరు పోమ్మన్నారట. తీరా ప్రయాణము అయి బస్సు దగ్గరకు వెళ్ళాక కుడి కన్ను అదురుతుంది అని వెనక్కు వచ్చేసారు.

శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా నీకు ఉండాలని ప్రార్ధిస్తూ

మీ – పే. సు.


*********** సద్గురు దేవా శరణం శరణం ************


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఓం

గొలగమూడి

24-5-65

పూజ్యులైన గురుబంధువులు శ్రీమతి లక్ష్మక్క గారికి పెసల సుబ్బరామయ్య నమస్కారములు. మాష్టారి రచనలలో, ప్రవచనాలలోనో ఎక్కడో గాని 'రాజు' వేషం వేసుకున్న సేవకుడు రాజు లేనపుడు రాణిగారి దగ్గరకు వెళ్లి "ఏమేవ్" అని రాజుగారు సంబోధించినట్లు సంబోధిస్తూ అతడు చక్కగా అభినయిస్తే అతనికి దండన తప్పకుండా అంత గొప్పగా ఉంటుంది" అని వ్రాశారు. ఆ మాట ఏ గ్రంథంలో, ఏ పేజీ ఎన్నో లైనో నాకు వ్రాయమనవి. శ్రమ కల్గిస్తున్నందుకు క్షంతవ్యుడను.

**కఠోరనియమపాలన లేని ఈ జన్మ ఏల!**
**ఇంద్రియలోలత్వము గల ఈ జన్మ ఏల!**
**చాపల్యంబుల నడచలేని ఈ బ్రతుకేల!**
**సద్గురు కృప లేని ఈ జన్మ ఏల ప్రభూ!!**

నమస్కారములతో

పె. సుబ్బరామయ్య.

*********** సద్గురు దేవా శరణం శరణం ***********


ఓం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

గొలగమూడి.

30-8-2002

డియర్ శివ !

నీరెండు లెటర్లు చేరాయి. 1) పోస్టు కార్డు. 2) Elavelp లో పెట్టిన కాగితాలు. బాగుంది. అన్ని స్వప్నాలకూ weight ఇవ్వనక్కర లేదు. శ్రీ దర్గాస్వామి వారు, శ్రీస్వామి, శ్రీ సాయి, శ్రీ మాస్టర్ లాంటి మహనీయులు కలలో కన్పిస్తే చాలా మంచిది. అలాగే శ్రీ నాంపల్లిబాబా గారు. అలాగే గనుక అవి కేవలం అన్ని స్వప్నాలు వలె త్రోసి వేసేందుకు వీలులేదు.

ఒకవేళ అర్థం కాకుంటే మరలా ఆ విషయం చెప్పమని హృదయ పూర్వకంగా ప్రార్థిస్తే తప్పక చెపుతారు. అదీ మనకు అవసరమైందంటేనే చెపుతారు. మనలో రావలసిన మార్పు వస్తే ఇక చెప్పవలసిన అవసరం లేదు, గనుక ఒక్కొక్కప్పుడు ప్రార్థించినా చెప్పకపోవచ్చు.

రాజు ఇక్కడ ఆరాధనకు 24-8-2002 న కూడా ఉన్నాడు. విషయాలన్నీ చెప్పాడు. అమ్మ, అన్న కూడా వచ్చారు. ఒక వారం ఉన్నారు. లెటరు వ్రాస్తానన్నాడు. ఇంకా లెటర్ రాలేదు! నాగేశ్వర రావు గారి కుమారుడు బాగున్నాడా ?

సాయి స్వప్నంలో సిగరెట్ త్రాగమంటే దాసగణు పితలా తిన్నట్లు చేస్తే సరి.

సత్య సాయి గారి సత్సంగం, దర్శనం వీలైనప్పుడంతా పొందుతుండు. వారిని గూర్చి ఇతరులు చెప్పే మాటలు పట్టించుకోవద్దు. వారి స్థితికి మనం చేరడం ఎన్నో జన్మలకో! వారిని గురించి దుర్విమర్శలు వినవద్దు.

శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా నీకుండాలని ప్రార్థిస్తూ

\- పె. సు.

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

## సార్ సత్సంగం

[Work is Worship]

24 minutes :50 seconds నుండి

వెయ్యి రూపాయలు ఇస్తున్నాడయ్య! చంపుతున్నాడు లంజాకొడుకు ఉదయం నుండి సందె వేళ దాకా! వెయ్యి రూపాయలు ఏమి చేసాము అయ్యా పని! నీ పేడ తట్ట పగల కొట్టుకోవటానికి నాయనా ఈ వెయ్యి రూపాయలు! డబ్బులు కోసము, నువ్వు తినే దానికి కాదు!! పేడ తట్ట పగలకొట్టుకోవటానికి పని! పని క్షుణ్ణంగా చెయ్యి! నిన్ను పగలకొడతా!


కనుక మనం ఆ పని చేసేదానికే కానీ  రుచి కోసం తిని శరీరం పెంచుకొని లగ్జూరియస్ గా అనుభవిస్తున్నాడు వాడు చూడు ఎట్లా అనుభవిస్తున్నాడో ఏమి ఇస్త్రీ షర్టు వేసుకుంటేనేనా అనుభవించినట్టు? లేకపోతే లే! ఇస్త్రీ చొక్కాలు వేసుకోకపోతే వాడు అనుభవించినట్లు కాదు లెక్క! నేను చూడు నెల అయింది ఈ చొక్కా తొడిగి, ప్యాంటు తొడిగి. నాకేమీ బుడ్డ మునిగిపోలా, ఎవరూ వచ్చి నన్ను పొగడబల్లా! బాగా పొగిడించుకున్న ఆయన ఇప్పుడు బొల్లినేని హాస్పిటల్ లో ఉన్నాడు. నిన్న రెండు మాట్లు ఆక్సిడెంట్ అంట! రెండు మాట్లు ! బుద్ధిలే! తాగి ఉన్నాడు. మోటార్ సైకిల్ వేసుకున్నాడు పడ్డాడు. మరలా లేచినాడు, మరల పడ్డాడు. తీసుకెళ్లి బొల్లినేని హాస్పిటల్ లో చేర్చాల్సి వచ్చింది.  ఇంక ఆడి నుండి బయటపడాలి అంటే ఎన్ని లక్షల కావాలనో, బొల్లినేని నుంచి బయట పడాలంటే!

నగేష్: అప్పుడు ఐరన్ షర్ట్లు ఇవేమీ ఉండవు కదా సార్ హాస్పిటల్లో ఉన్నంతవరకు (నవ్వులు)

సార్: ఆసుపత్రి నుంచి బయటకు వచ్చినామైన ఈయన దగ్గర డబ్బులు ఉంటే కదా! బొచ్చు అక్కడ అంతా ధార పోసుకుని! వీడు యాడ యాడ









ఫ్రాడ్ చేసుకుని సంపాదించినదల్లా అక్కడ పోయే! ఇకనేంటి వీడికి వచ్చేది? ఈ ఊళ్లో నాకు తెలిసి నా కంటితో అబ్బా! నాయనా! గ్రేట్ గ్రేట్ సాధకులు అంతా, స్వామికి సేవకులంతా వాడికున్న తెలివి ఎవరికి ఉంది అన్నారు. నేను ఆరోజు ఇట్లనే ఉన్న ఈ రోజు ఇట్లనే ఉన్న! వాడు అర్ధ రూపాయి ఎత్తుకొని వచ్చినాడు. ఒకటిన్నర లక్షల రూపాయలు కారు యాక్సిడెంట్ అయ్యి ఆ యాక్సిడెంట్ లో నుంచి బయట పడటానికి అర్ధ రూపాయి ఉందంట వాడి జేబులో బస్సు చార్జీలు పోను! ఆస్తి మొత్తం పోయింది. ఏమైంది? నీ ఫ్రాడ్ ఏమయింది? రాత్రిపూట సిమెంట్ కట్టలు ఏమయ్యాయి? వెంకయ్య స్వామి గమ్మున ఉండడు! చూస్తాడు చూస్తాడు చూస్తాడు అంతే మూసేస్తాడు కన్ను! కనుక మనము ఇచ్చిన పనిని సక్రమంగా నిర్వర్తించాలా! మనకి ఇచ్చిన opportunity అందుకనే భగవంతుడు ఆయన చెప్పినది : **ఇచ్చిన సదవకాశం సద్వినియోగం చేయి లేకపోతే బూడిదై రాలిపోతావు!**

ఒక భక్తుడిని ఉద్దేశించి - ఏమి స్వామి నువ్వు ఏమన్నా కొడుతూ ఉన్నావా లేదా ఇక్కడ! ఊరికినే ప్రదక్షిణలేనా ! ప్రదక్షిణలు సెకండరీ! ప్రదక్షిణలు

సెకండరీ! ఒక టైం పెట్టుకో! రోజుకి ఒక గంటో, అరగంటో పెట్టుకో చాలు! స్వామి నీ పని చేస్తేనంట మాకు! మాకు పని చేసే ఎబిలిటీ నేర్చుకోవద్దా మేము! నేర్చుకుంటే నీ పని బాగా చేస్తాం మేము! కనుక ఎక్కువ సేపు నేను మీ దగ్గర ఉండలేను. భరద్వాజ మాస్టర్ నాకు మాత్రం నేర్పించింది అదయ్య. అందరికీ ఏం నేర్పించినాడో? హారతులు పాడమన్నాడు, సాయి చరిత్రలు చదువుకోమన్నాడు. నాకు నేర్పించింది. **ఇచ్చిన పని ఎవ్వరూ చేయలేనంత చక్కగా చేయాలి నువ్వు.** అప్పుడు సాయిబాబా మెచ్చుకుంటాడు. అంతేగాని మనకు ఇచ్చిన పని ఎగనూకి హారతులు చేసుకుంటాను. భజనలు చేయిస్తాను. పారాయణలు చేయిస్తాను, చేస్తాను, అవి కాదు! అవి కాదు! అని చెప్పినాడు. నువ్వు ఒక పుస్తకం ఇవ్వవయ్యా పిలకాయలకి. వాళ్లు అల్లాటప్పగా గ్రౌండ్లో యాడన్నా తిరిగి ఎగిరే దానికి బదులు పుస్తకం చదువుకుంటారు సాయిబాబా చరిత్ర ఇస్తే. నువ్వు ఎవరు చేయలేనంతగా చేస్తూ పని నీకు టైం ఉన్నప్పుడు వాళ్లకి చెప్పు! నువ్వు నేర్చుకోవటానికి వచ్చినావు గాని, వెంకయ్యస్వామి చుట్టూ తిరుగుతూ ఉంటే అయిపోద్ది అనేది ఏమీలే! నా అనుభవాన్ని కొంతమంది

కోట్ చేస్తారు. నువ్వు చదవకుండా ఉంటేనే హెడ్మాస్టర్ టెస్ట్ పాస్ చేయించినాడు కదా అని నాకు హెడ్మాస్టర్ టెస్ట్ వద్దో రామచంద్ర నేను అంటున్నాను! అందుకు చేయించినాడు పాసు. నాకు వద్దు ఆ హెడ్మాస్టర్ గా నేను కూర్చోలేను ఆ కుర్చీలో! చాలా ఇబ్బందులు ఉన్నాయి హెడ్మాస్టర్ కుర్చీలో కూర్చుంటే ఒక్కొక్కటి శరీరతత్వం ఒక్కొక్క విధంగా ఉంటుంది. మెంటాలిటీ ఒక్కొక్క రకంగా ఉంటుంది. నేను ఎవరినీ కేర్ చేయను. సుధీంద్రబాబు చెప్పినారే **"డోంట్ కేర్ ఫర్ ది వరల్డ్"** అని. అదే పద్ధతి నాది. ఆయన చెప్పినది మొదలుకొని ఇంకా నాకు ఎక్కడైతే మనం తప్పు పోతామో అక్కడే వేసినాడన్నమాట ఆయన గడ్డపార ! ఒరేయ్ ఇక్కడ పోతాండ్ర తప్పు అనుకుంటే అక్కడ వేసినాడు.

## మహాత్ముల వాక్యాలు

**నీలకంఠరావుపేట సద్గురు శ్రీ శ్రీ శ్రీ దర్గాస్వామివారు శ్రీ సుబ్బరామయ్య సార్ గూర్చి** చెప్పినవి

- జిహ్వను జయించాడు.
- సార్ ని చూపెడుతూ "పరోపకారార్థ మిదం శరీరమ్".

- వెంకయ్యస్వామికి దత్తుడు, మాకూ దత్తుడే.
- వెంకయ్యస్వామి తెచ్చుకున్నాడు నిన్ను. నీ చేత తప్పు చేయించడు.
- వెంకయ్యస్వామిలో సుబ్బరామయ్య వున్నాడు,సుబ్బరామయ్యలో వెంకయ్యస్వామి స్వామి వున్నాడు.

**-------- సద్గురు దేవా శరణం శరణం --------**



**సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ పాదుకలు**